

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 11 మార్చి 2025 పేజీలు 10


## మహిళా స్వావలంబనకు మద్దతుగా
# మరో అడుగు

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మేయర్, డిప్యూటీ మేయర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మహిళలు ఆర్థికంగా స్వాలంబన సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ ఏర్పాటు చేసుకున్న స్నేహిత సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మహిళలను వ్యాపారవేత్తలు గా రాణించేలా ప్రోత్సహిస్తుందన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆసక్తి గల స్వయం సహాయక సంఘాల మహిళలచే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేలా చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారితను ప్రోత్సహిస్తూ స్వయం మిగతా 2లో



## మోసాలతో హడలెత్తిస్తున్న కేటుగాడు అరెస్ట్



### రూ. 91 లక్షలు రికవరీ,
### వివరాల వెల్లడించిన డిసిపి డాక్టర్ బి.బాలస్వామి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : నూతన ఇండ్లకు చౌకగా తన వద్ద ఫర్నిచర్ ఉందంటూ గృహ యజమానులను మోసగిస్తూ దాదాపు రూ.91 లక్షలు కాజేసి తప్పించుకు తిరుగుతున్న కేటుగాడిని నారాయణగూడ పోలీసులు పట్టుకొని సోమవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. మిగతా 2లో

## ప్రజావాణి దరఖాస్తులను
# త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలాని-డా. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసి.ఎం.ప్రజావాణి,జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులందరు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలాని,డా. ముకుందరెడ్డిలు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు నేరుగా ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మత్తం 80 దరఖాస్తులను ప్రజలనుంచి స్వీకరించడం జరిగిందని వారు చెప్పారు. అట్టి ఆర్జీలను పరిశీలించి, సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తగిన దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు పవన్‌కుమార్,కోటాజీ,డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,ఏల్డీఎం సుబ్రమణ్యం,సి.పి.ఓ. సురేందర్,రాజేందర్, శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులతో
# ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సోమవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, చెరువుల సుందరికరణలో భాగంగా పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణలో భాగంగా న్యాయ చిక్కులు ఏర్పడటంవలన కోర్ట్ పరిధిలో ఉండటం వలన సుందరికరణ పనులకు ఆటంకం ఏర్పడినది అని, పనులలో జాప్యం నెలకొంది అని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. కైదమ్మ కుంట చెరువు సుందరికరణకు తోడ్పాటును అందించాలని అన్నారు.అదేవిధంగా రోడ్లు, లింక్ రోడ్లకు ,రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి నాగిరెడ్డి, టిపిఎస్ రాకేష్, సర్వేయర్ జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన రోడ్లను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ప్రజల విన్నపం మేరకు జనవరి 30వ రోజున మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అపర్ణ కాలనీ, నూజివీడు కాలనీ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడిగా కేవలం 40 రోజులలోనే హందా నిధులతో 2.50లక్షలతో రాయల్ పార్క్ నుండి నూజివీడు బస్ స్టాప్ వరకు నూతన రోడ్లు మంజూరైనా సందర్భంగా ఆయా కాలనీలను సోమవారం పర్యవేక్షించారు. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ.. కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి పది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకొని మా కాలనీని కూన శ్రీశైలం గౌడ్ చొరవ తీసుకుని అభివృద్ధి పరిచారని కొనియాడారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందాన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆగం ఐపోయిందని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొంపల్లి ప్రజల తరఫున ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, శివకుమార్ గౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎర్రోళ్ల కృష్ణ, రాము గౌడ్, ఎత్తిరాజా రావు, కావలి గోపాల్, అంజి ముదిరాజ్, షైక్ ఇబ్రహీం, కాలనీ అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, సెక్రటరీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఆర్-నవరత్న మహిళాపురస్కారాల ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్‌ః జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. నవరత్న మహిళాపురస్కారాలను ప్రదానం చేసారు. ముఖ్యఅతిథిగా దక్షిణ మధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ హాజరయ్యారు. వంశీ అధినేత వంశీరామరాజు, లంకలక్ష్మీనారాయణ(యువకళావాహిని),డా.పులివర్తి కృష్ణమూర్తి ఆధ్యాత్మికవేత్త, సేవారత్న వడ్లకొండ వెంకట్రావు, నిర్మలాప్రభాకార్(తెలుగు విశ్వవిద్యాలయం), రామరాజు లక్ష్మీశ్రీనివాస్(గుంటూరు), వీవీరాఘవరెడ్డి(కార్తీక డెవలపర్స్)-అతిథులుగా హాజరయ్యారు. పురస్కార స్వీకర్తలు వీరే-బెజవాడ భువనేశ్వరి -సంగీతం, పింగళి చంద్రిక-బోధ నారంగం, మృదుల కడియాల-టీవీనటి, శైలజామిత్ర-సాహిత్యం, గిరిజ రేపల్లి -సినిమా, అర్చనగుత్తి-నృత్యం,పాలపర్తి సంధ్యారాణి- సాంస్కృతిక రంగం, సుధామయి -వ్యాఖ్యానం, యం.లలితారాజ్-రంగస్థలం..వీరు పురస్కారాలను అందుకు న్నారు. అర్చన నృత్యనికేతన్ డైరెక్టర్ నృత్యగురువు అర్చన గుత్తితోపాటు శిష్యబృందంచే కూడిపూడి నృత్యప్రదర్శన మనోహరంగా సాగింది. బేబి శేషబట్టార్ ఆరోహి శరణ్య చే నృత్యప్రదర్శన నిర్వహించారు. ఈ వేడుకను జీవీఆర్ కల్చరల్ పౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి నిర్వహించారు.

# మహిళా స్వావలంబనకు మద్దతుగా మరో అడుగు

**మొదటి పేజి తరువాయి :**ఉపాధికి ఊతం ఇచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఈ క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా నగర ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం, భోజనం అందుబాటులోకి వస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్ వేగవంతంగా అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలందరూ వినియోగించుకొని తమ నైపుణ్యత, ఆసక్తి మేరకు రాణించాలన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, కార్యాలయ ఉద్యోగులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు.జూబ్లీహిల్స్ సర్కిల్ కు చెందిన స్నేహిత స్వయం సహాయక సంఘానికి చెందిన ఐదు మంది మహిళలు రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఇట్టి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యు.సి.డి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, డి.సి ప్రశాంతి, అమీర్పేట్ ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్, డి.పి.ఓ ఆశ, స్నేహిత స్వయం సహాయక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంటీసీకు మను అడ్వకేట్ ద్వారా చట్టపరమైన విజయం

## ★ అడ్వకేట్ మను యొక్క సహకారం ★ 12 సంవత్సరాలుగా కొనసాగిన వాణిజ్య వివాదంలో అడ్వకేట్ మను ద్వారా ఎంఎంటీసీ చట్టపరమైన విజయం సాధించింది



Date:

LEGAL VICTORY OF A GOVT. OF INDIA ENTERPRISE - MMTC

**MMTC Secures Legal Victory Through their Counsel Mr. Manu, Advocate In 12-Year -Long Commercial Dispute- Hyderabad.**

After a prolonged legal battle spanning over 12 years, MMTC Limited, a Government of India enterprise, has secured a significant legal victory in a commercial dispute against MBS Jewellers Private Limited,MBS Impex Pvt.Ltd., and their Managing Director, Mr.Sukesh Gupta, the City based jeweller.

The judgment was delivered by the Hon'ble Principal Special Court for Trail & Disposal of Commercial Disputes in Hyderabad on February 10, 2025 in **COS No.19 /2016.**

The case was filed by MMTC Limited in pursuit of recovering Rs.228.82 crores along with an interest of 13.25% per annum . The suit was originally filed on September 30,2013, and has since gone through multiple legal proceedings, including CRPs to the Hon'ble High Court.

In the final judgement , the Court ruled in favour of MMTC, directing the defendants- (i) MBS jewellers Pvt.Ltd., (ii)MBS Impex Pvt. Ltd., and (iii) Mr.Sukesh Gupta – to jointly and severally pay the amount of Rs.228.82 crores along with interest at 13.25% pa, **with costs**. The Suit against Defendants 4 to 11 was dismissed without costs.

Hyderabad
Dt:08-03-2025

MANU
ADVOCATE
E.No.TS/579/1982
Counsel for MMTC Ltd.

MANU
Advocate
(Enrollment No: TS/579/1982)

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : 12 సంవత్సరాలుగా కొనసాగిన న్యాయపరమైన పోరాటం తర్వాత, భారత ప్రభుత్వ సంస్థ అయిన ఎం ఎం టి సి లిమిటెడ్ ప్రముఖ విజయాన్ని సాధించింది. ఎంబీఎస్ జువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంబీఎస్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వీటి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుకేష్ గుప్తా (హైదరాబాద్కు చెందిన ప్రముఖ జువెలర్) వ్యతిరేకంగా ఈ వాణిజ్య వివాదంలో ఈ విజయం సాధించింది. హైదరాబాద్లోని ట్రయల్ మరియు కమర్షియల్ డిస్ప్యూట్స్ డిస్పోజల్ కోసం ప్రిన్సిపల్ స్పెషల్ కోర్టు ద్వారా 2025 ఫిబ్రవరి 10 న సిఓఎస్ నెంబర్.19/2016 కింద ఈ తీర్పు వెలువడింది. కేసు నేపథ్యంఎంఎంటీసీ లిమిటెడ్, రూ. 228.82 కోట్లు మరియు 13.25% వార్షిక వడ్డీ ను తిరిగి పొందేందుకు ఈ కేసును దాఖలు చేసింది. ఈ దావా మొదటగా 2013 సెప్టెంబర్ 30 న దాఖలైంది. అప్పటి నుంచి ఈ కేసు అనేక న్యాయపరమైన ప్రక్రియలు, సిఆర్పిలు (సివిల్ రివిజన్ పిటిషన్లు) హైకోర్టో కొనసాగాయి.అంతిమ తీర్పు; కోర్టు ఎంఎంటీసీ పక్షాన తీర్పు ఇచ్చింది మరియు కింది ప్రతివాదులను ఈ మేరకు ఆదేశించింది: 1. జువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2. ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ 3. శ్రీ సుకేష్ గుప్తా ప్రతివాదులు సంయుక్తంగా మరియు వ్యక్తిగతంగా రూ. 228.82 కోట్లు వడ్డీతో కలిపి 13.25% వార్షిక వడ్డీ తో పాటు, ఖర్చులు చెల్లించాల్సిందిగా కోర్టు ఆదేశించింది. ప్రతివాదులు 4 నుండి 11 వరకు కేసును ఖర్చులు లేకుండా కొట్టివేయబడింది. ఈ విజయాన్ని సాధించడంలో అడ్వకేట్ మను యొక్క సమర్థవంతమైన న్యాయ సహకారం ముఖ్యపాత్ర పోషించింది. ఆయన కేసును నైపుణ్యంతో నిర్వహించి, ఎం ఎం టి సి కు అనుకూలమైన తీర్పును తీసుకురాగలిగారు.

# ఫోర్స్ ఎన్ఎక్స్‌టి ఫర్ వాట్స్ ఎన్ఎక్స్‌టి క్యాంపెయిన్ ప్రారంభం వ్యక్తిగత శైలికి కొత్త నిర్వచనం




హైదరాబాద్, మార్చి 2025: పురుషుల లోదుస్తులు, క్రీడా దుస్తులు, వ్యాయామ దుస్తులకు ప్రసిద్ధి చెందిన ఫోర్స్ నెక్స్ట తాజాగా ఫర్ వాట్స్ నెక్స్ట క్యాంపెయిన్ను ప్రారంభించింది. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఈ క్యాంపెయిన్ ఆధునిక పురుషుల వ్యక్తిత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ఫ్యాషన్ను ప్రతిబింబించేలా రూపొందించారని తెలిపారు. ప్రముఖ దర్శకుడు ఉజేర్ ఖాన్ రూపొందించిన ఈ యాడ్లో ఫోర్స్ నెక్స్ట దుస్తులను గర్వంగా ప్రదర్శిస్తూ సాధారణ సందర్భాలను ఫ్యాషన్ స్టేట్మెంట్గా మార్చడాన్ని చూపించారు. ఈ క్యాంపెయిన్ను లోవ్ లింటాస్ రూపొందించగా, టెలివిజన్, డిజిటల్, సోషల్ మీడియా వేదికలలో విడుదల చేశారు.

# నియోజకవర్గ కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

## సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 55 నియోజ కవర్గ కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను రూ.11,600ల కోట్లతో నిర్మిస్తోందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు .సోమవారం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ పై ట్విట్టర్ వేదికగా విమర్శనాస్త్రాలను సంధించారు.ఈ విషయమై డాక్టర్ నీలిమ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దార్శనిక నాయకుడన్నారు.బిఆర్ఎస్ పెద్దల మాదిరి మోసం చేసే వ్యక్తి కాదని స్పష్టం చేశారు. కేజీ టు పీజీ అని మోసం చేసిన ఘనత మాజీ సీఎంకే దక్కుతుందన్నారు.మౌలిక వసతుల కల్పనలో వైఫల్యం,ఉపాధ్యాయ పదోన్నతుల్లో జాప్యం చేసినవారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను తక్కువ చేసి చూపేందుకు వెటకారంగా మాట్లాడటాన్ని తప్పుబట్టారు.బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారి అభ్యున్నతికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు.నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ఒకే చోట చదివేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించడాన్ని స్వాగతించాలన్నారు .ప్రపంచ స్థాయి క్రీడా సౌకర్యాలు,పౌష్టికాహారం అందిస్తారన్నారు.అందుకు గానూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అభినందనలను తెలియజేశారు.

## ఈనెల 13వ తేదిన మల్లేపల్లిలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా- ఉపాధి కల్పనాధికారి ఏ. వందన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు హైదరాబాద్ మల్లేపల్లిప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కల్పనా అధికారి కార్యాలయంలో ఈనెల 13వ తేదిన ఉదయం 10.00 గంటలనుంచి వై.ఎస్.కె. ఇన్‌ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 100 ఖాళీలకుగాను ప్రత్యేకంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ.వందన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాకు పదవ తరగతి,ఇంటర్మీడియేట్,డిగ్రీ విద్యార్హతలుగల అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హతలతో జాబ్ మేళాకు హాజరుకావాలని,ఇతర వివరాలకు తమ వెబ్‌సైట్ లేదా ఫోన్ .8328428933 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె ప్రకటనలో తెలిపారు.

# మోసాలతో హడలెత్తిస్తున్న కేటుగాడు అరెస్ట్

**మొదటి పేజి తరువాయి :**ఈ వివరాలను సెంట్రల్ జోన్ డీసీపీ డాక్టర్ బి బాలస్వామి ఇతర అధికారులు అడిషనల్ డీసీపీ జే నరసయ్య, ఏసీపి కే శంకర్, ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్లతో కలిసి వెల్లడించారు. ఐదు సంవత్సరాల క్రితం వెస్ట్ బెంగాల్ నుంచి పలాస్ పౌల్ (46) నగరానికి వచ్చి జవహర్ నగర్ లో స్థిరపడ్డాడు. జులాయిగా తిరుగుతూ మాటలే పెట్టుబడిగా మార్చుకొనీ, తాను ఇంటీరియర్, ఎక్టీరియర్ డిజైనర్ నంటు నూతన గృహ యజమానులను కలుస్తుండేవాడు. తన వద్ద ఉన్న నకిలీ శాంపిల్స్, వీడియోస్ చూపిస్తూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన మెటీరియల్ అందిస్తున్నానంటూ నమ్మించేవాడు. ఈ క్రమంలో వారి వద్ద నుంచి లక్షల్లో డబ్బులు తీసుకొని బాండ్లు రాసిస్తూ కనిపించకుండా పోయేవాడు. ఇందులో భాగంగా బషీర్బాగ్ ప్రాంతంలోని అవంతి నగర్ కు చెందిన ఎం నిఖిత్ రెడ్డి నుంచి రూ. 66 లక్షలు తీసుకొని మెటీరియల్ సరఫరా చేయకుండా, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తిరుగుతున్నాడు. ఇలానే శంషాబాద్ ప్రాంతంలో. రూ. 15.5 లక్షలు, రాయదుర్గం ప్రాంతంలో రూ.10 లక్షలు కాజేశాడు. గత నెల 22న నికిత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ స్టేషన్ కు చెందిన ఎస్సై వెంకటేష్ తో టీం ఏర్పాటు చేసి రంగంలోకి దించాడు. వీరు తెలివిగా వెంగళరావు నగర్ లోని కృష్ణ కాంత్ పార్కు వద్ద ఆదివారం వలపన్ని పట్టుకున్నారు. తనని లోతుగా ఎంక్వయిరీ చేయగా, గతంలో ఎస్సార్ నగర్ స్టేషన్లో రౌడీషీట్ ఉన్నట్లుగా తెలిసింది. అక్రమ సంబంధం నేపథ్యంలో మిత్రుడిని చంపిన కేసులో బెయిల్ పై బయట ఉంటూ, కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. ఇతనిపై క్రైమ్ నెంబర్ 45/2025 యు/ ఎస్ :316(4) బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తన వద్ద నుంచి 120 గ్రాముల బంగారం, 40 వేల క్యాష్, తెల్లటి హోండా యాక్టివా (టీ ఎస్ 09 ఎఫ్ 9037 , 4 సెల్ ఫోన్స్, రిజిస్టర్ డాక్యుమెంట్స్ రికవరీ చేసినట్లుగా డీసీపీ తెలిపారు. ఈ సందర్భంగా తక్కువ సమయంలో కేటుగాడిని పట్టుకున్న అధికారులకు రివార్డును అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సై వెంకటేష్, కానిస్టేబుళ్లు అభిలాష్, ఎం సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ, తెలంగాణ మాదిగ సంఘాల సంయుక్త సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పిడమర్తి రవి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దళిత వర్గీకరణ హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమనే నైతిక హక్కు మందకృష్ణ మాదిగకు లేదని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పిడమర్తి రవి హెచ్చరించారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో రెండు తెలుగు రాష్ట్రాల ఎంఆర్పీఎస్ నేతలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిడమర్తి రవి ,ఆంధ్ర ప్రదేశ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృపాకర్ మాదిగతో కలిసి మాట్లాడారు .. వర్గీకరణకు చట్టం చేయడానికి సిద్ధంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రాలో కూడా దళిత వర్గీకరణ జరగాలని తెలిపారు. తెలంగాణలో దళిత వర్గీకరణ ఏబిసిడిలుగా జరగాలన్న మందకృష్ణ, ఆంధ్రాలో జిల్లాల వారి వర్గీకరణ పై మాట్లాడకపోవడం విచిత్రంగా ఉందన్నారు. తెలంగాణలో వర్గీకరణకు ముందు మాదిగల రిజర్వేషన్ పై మాట్లాడని మందకృష్ణ, వర్గీకరణ అనంతరం 11% ఉండాలని మాట్లాడడం విడ్డూరమన్నారు. ఏపీ మాదిగలు మందకృష్ణ పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. లక్ష డబ్బులకు వసూలు చేసిన డబ్బులు మందకృష్ణ ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. డప్పుల కార్యక్రమం ఏపీలో పెట్టుకోవాలని మందకృష్ణకు హితోపదేశం చేశారు. ఏపీలో మాదిగలకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఏపీ అధ్యక్షుడు పేరపోగు వెంకటేశ్వరరావు, దండు వీరయ్య, మేరీ మాదిగ ,సతీష్ మాదిగ ,రాయి కంటి రాందాస్, బూదాల బాబురావు , మీసాల మల్లేశం, డా. నంద్రు నరసింహారావు, బోరెల్లి సురేష్, బోయిని ఎల్లేష్, నక్క మహేష్, దేవరకొండ నరేష్, జోకు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా ధ్వజ స్థంభ ప్రతిష్ఠాపన మహోత్సవం

### విశేషంగా హాజరైన భక్తులు – గురువులకు పాద పూజ



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధి హుడా కాలనీ ఫేజ్ –2లో నెలకొన్న శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం లో ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. విశేషంగా హాజరైన భక్తుల మధ్య ఆలయ ధ్వజ స్థంభ ప్రతిష్టాపన జరిగింది. కార్యక్రమంలో భాగంగా కుంభ ప్రోక్షణ, అలంకరణ, ఆశీర్వచనము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజుల మహోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన



గురువులను ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, భక్తులు సత్కరించి పాద పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనంద్‌రాజ్, ఆలయ కమిటి అధ్యక్షులు ఎస్. రాములు, కాలనీ ప్రధాన కార్యదర్శి కె. సతీష్‌కుమార్, ఆలయ ప్రధాన కార్యదర్శి యం. శ్రీనివాస్‌రావు, కాలనీ కార్యదర్శి ఏ. నగేష్, ఆలయ కోశాధికారి వెంకటేష్, ధ్వజ స్థంభ దాతలు భవాని ప్రమోద్‌కుమార్ అనిత, భవాని రాజశేఖర్ విజయ దంపతులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలను సత్కరించిన నాయకులు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ సాగర్ కాంప్లెక్స్ లోని రాష్ట్ర కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు, కార్యకర్తలను ఘనంగా సత్కరించి ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళలు అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాన రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మాట్లాడుతూ మహిళల అభ్యున్నతితోనే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా చక్కదిద్దుతున్న మహిళల తోనే దేశాభ్యున్నతి సాధిస్తుందని అందుకోసం చట్ట సభల్లో కూడా మహిళలకు పురుషులకు సమానంగా ప్రాతినిద్యం కల్పించే విధంగా పాలక వర్గాలు ముందుకు సాగాలని ఈ




సందర్భంగా జగన్నాదం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర కోశాధికారి అవాంచ మురలీధర్, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, లక్ష్మనచారి, మహిళా కార్యదర్శి బాణాల ఇందిర ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగానే రాజకీయాలు : బీజేపీ నేత గీతామూర్తి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః బ్రహ్మకుమారీస్ చేస్తున్న ఆధ్యాత్మిక , నైతిక ,సామాజిక సేవలు గొప్పవని గీతామూర్తి అన్నారు. రాజకీయాలు 24 బై 7 నిరంతరం ప్రజల సేవలో ఉండాలని బీజేపీ సీనియర్ మహిళానేత గీతామూర్తి అన్నారు. రాజకీయాల్లో మహిళలు రాణించడం ఎంతో కష్టసాధ్యమైన పని అన్నారు. ప్రజాసమస్యల పట్ల నిరంతరం ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వాలతో పనిచేయించుకోవాల్సి ఉంటుందని, కోవిడ్ సమయంలో పనిచేసిన ఆషా వర్కర్లకు కోవిడ్అనంతరం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తాము ధర్నాలు నిర్వహించి బాధితులకు న్యాయం చేసామన్నారు. బ్రహ్మకుమారీస్ (మహదేవ్‌పూర్) మహిళాదినోత్సవం నిర్వహించారు.బీజేపీ తెలంగాణ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతామూర్తిని(హైదరాబాద్) ఈ సందర్భంగా సత్కరించారు. రాజు, సునీత టీం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అమృత పర్వతారోహణం, సునీత వ్యవసాయరంగం, పద్మావతి వంటరి మహిళలకు చేయూత, వసుంధర ఇన్‌కంట్యాక్స్, మేజర్‌రాధి ఆర్మీ, గీతామూర్తి రాజకీయ రంగం, డా.సుకన్య వైద్యం, డా.శాలిని విద్య, అనుపమ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్...తదితరులను ఈ కార్యక్రమంలో సత్కరించారు. ఈమేరకు గీతామూర్తి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## మెగాసిటీ నవ కళావేదిక 'ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డ్స్'ప్రదానం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః మెగాసిటీ నవ కళావేదిక వరల్డ్ ఉమెన్స్‌డే ను రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. 'ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డులు 2025' ప్రదానం చేసారు. ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి, పూర్వ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, దైవజ్ఞశర్మ, కంజర్ల ఈశ్వరాచారి, డీఎల్ పాండు డా.టి,ఆనందమూర్తి–అతిథులుగా హాజరయ్యారు. సుమారు 33మంది ప్రతిభావంతులైన వివిధరంగాలకు చెందిన మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అంకెనపల్లి మల్లికార్జునరావు ఫౌండర్ ప్రెసిడెంట్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలు–రాఘువ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు ఈ వేడుకను నిర్వహించారు. డా.తోట ఉషారాణి, శ్రీలత, డా.బీఆర్ రినోషా, డా.ఐశ్వర్యారెడ్డి ,కే.రజని, ఎస్వీశైలజ,భూక్యాపవిత్ర, వీణ, డా.సౌమయ్య,రాజేశ్వరి తదితరులను సత్కరించారు.

# ఆలయాలు కోరని ఆదిశక్తి రూపం మహిళ

▶▶ ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ▶▶ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళా దినోత్సవ వేడుకలను హిమాయత్ నగర్ డివిజన్ లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ సభ్యులు డాక్టర్ బాల లక్ష్మి, అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ డాక్టర్ నైనా జైస్వాల్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఉప్రశీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా శోభన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆలయాలు కోరని ఆదిశక్తి రూపం మహిళలని అన్నారు. మహిళలు మహోన్నతులని కొనియాడారు. ప్రభుత్వాలు మహిళలకు మరింత భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మహిళలకు పలు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళలు, సామాజిక కార్యకర్తలు, అధికారులు, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు సీఐ నర్సింహ రాజు



కూకట్పల్లి మేజర్ న్యూస్ ,నేరాల నియంత్రణకు సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. సోమ వారం పోలీస్‌స్టేషన్ పరిధి లోని మస్జీద్–ఏ– మహ మ్మదీయ, గౌతమ్ నగర్ లో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ను మజీద్ ఆవరణలో ఎస్ఐ రాంనారాయణ్ తోకలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు చేసేవాళ్లు కూడా భయపడుతారన్నారు.ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన మస్జీద్–ఏ–మహమ్మదీయ పెదలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ పెద్దలు మాకసూద్, సయ్యద్ గౌస్, అజ్మీర్, ముజీబ్, అజీమ్, నజీర్ ఖాన్, కైసర్, ఫిరోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నివ్రితి, పన్విత–చిన్నారుల నృత్యం సమ్మోహనం..!!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః పొరపు పవన్‌కుమార్, శిరీషల పుత్రిక నివ్రితి (ఫస్ట్ క్రై ఇనిషియేటర్స్ స్కూల్ ల్లో ఎల్‌కేజీ చదువుతుంది. మధురానగర్ నిజాంపేట).వెచ్చాలపు ఆనంద నాయుడు, అరుణల సుపుత్రిక పన్విత(వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి స్కూల్,బాచుపల్లి మధురానగర్ నిజాంపేట)గురువు శ్రీకృష్ణ.. ఈ బాలలు నృత్యామాల నాట్యాలయ వెల్ఫేర్ సొసైటీ ,సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి, ఉమెన్స్‌డే– సంగీత నృత్య నీరాజనం 2025లో తమ సంప్రదాయ నృత్యా లతో సమ్మోహనపరిచారు. ఎవం. వీరేశ్‌యాదవ్ ఈ వేడుకలను రవీం ద్రభారతిలో నిర్వహించారు. బాలల నృత్యప్రతిభకు మెచ్చి సంస్థ మెమెం టోలను, సర్టిఫికేట్లను అందించి సత్కరించడం విశేషం!


IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASSRANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO. 106 OF 2025

Between:
Challa Rajasekhar Reddy & others ..Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy DistrictAt Abdullapurmet & another ...Defendants
To,
All Concerned ...Defendant No2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of deceased Smt. Challa Yashodamma, who died intestate on 14-06-2001, due to ill-health against you and another before the Hon'ble Principal Junior Civil Judge-Cum-XIV Addl. Judicial Magistrate of First Class, Ranga Reddy District at Hayathnagar and the above suit is posted on 13-03-2025 for objections. If any person/s he/she/they are having any objections he/she/they may appear before the Hon'ble Court on 13-03-2025 at 10:30 A.M either in person or through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of land bearing Plot No.285 and 285/A, admeasuring 457 sq. yards or equivalent to 382.97 sq. meters, in Sy.Nos.86, 87,88 and 89, situated at Kuntloor village and Grampanchayath, Abdullapurmet (Previously Hayathnagar) Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: Plot No.286 SOUTH: 30' wide Road EAST: APSRTC Colony WEST: 25' wide Road

(BY ORDER OF THE COURT)
(M. SHIVA SHANKAR) (TS/3624/2001)
CH. BAL REDDY Advocates, Plot No.5. Thulja Bhavani Colony, Hyderabad
Counsel for the Plaintiffs Phone No.9440725458

# మహిళా చైతన్య దీప్తి 'సావిత్రిబాయి పూలే

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహిళల అభ్యున్నతికి మొట్ట మొదటి బహుజన మహిళ సావిత్రి బాయి పూలే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముది రాజ్ అన్నారు. సావిత్రి భాయ్ పూలే వర్ధంతి సందర్భంగా గౌతమ్ నగర్ చౌరస్తాలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి ఆయన బీజేపీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వీకే మహేష్ ముదిరాజ్ మాట్లాడు తూ..ఆనాటి కాలంలో బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా సావిత్రి బాయి పూలే పోరాడా రని తెలిపారు. సామాజిక చైతన్యం తీసుకు ని వచ్చిన సావిత్రిబాయి పూలే నేటి తరం మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు. మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ... పూలే ఆశయ సాధన కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నా రు. బాలికల విద్య, మహిళా సాధికారత కోసం సావిత్రి భాయ్ పూలే ఎంతో శ్రమించార ని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం సైతం మహిళా సాధికారత కోసం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. బేటీ బచావో -బేటీ పడావో, ప్రధాన మంత్రి స్వనిధి, మహిళా గ్రూప్ లకు వడ్డీ లేని రుణాలు పంపిణీ బీజేపీ ఘనతే అన్నారు. మహిళల ఆత్మగౌరవర్ధం 11 కోట్ల టాయిలెట్స్ స్వచ్ఛ భారత్ మిషన్ లో కట్టించారని తెలిపారు. ముస్లిం మహిళల రక్షణ కోసం ట్రిపుల్ తలాక్ పై చట్టం చేశార న్నారు. ముద్ర లోన్స్, పిఎం. ఈజిపి ద్వారా మహిళలకు భారీ సబ్సిడీ రుణాలు అందుతు న్నాయని తెలిపారు. ఈ దేశానికి మహిళ లను రాష్ట్రపతిగా, ఆర్థిక మంత్రిగా చేసింది మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా కో-కోశాధికారి జీడి. బాలచందర్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా కన్వీనర్ కిరణ్, చింత కుంట విఠోభా, బలరాం, వెంకట్ యాదవ్, వేణు గోపాల్ యాదవ్, బాలు, గన్న, రాకేష్, నర్సింహాచారీ, వెంకట కిషోర్, అనిల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# టి.ఎన్.జి.ఓ రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాసరావుకు నివాళులు



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాసరావు ఆకస్మాత్తుగా మృతి చెందడంపట్ల టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర నేతలు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం రామినేని శ్రీనివాసరావు స్వగృహానికి టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వేంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ టి.జి.ఓ. జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్‌తోపాటు వివిధ జిల్లాల నేతలు తరలివచ్చి, ఆయన మృతదేహంమీద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ బొట్టు శీనన్న జీవితమంతా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలతోనే కొనసాగిందని, ఆయన లేని ఉద్యమాన్ని ఊహించుకలేమన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన ఉద్యమాలతోపాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఊదిన బొట్టు శీనన్న ఆకాల మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఆయన మృతి టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘానికిక తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు శీనన్న అమరుడుగా ఉంటాడని వారి ఆశయాలను కొనసాగిస్తామని ఆయన ప్రతిజ్ఞ చేశారు.

# ప్రత్యేక విద్యా బడ్జెట్‌కై విద్యార్థి సేన డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ; ఈ నెల 12 నుండి ప్రారంభంకానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగం అభివృ ద్ధికై ప్రత్యేక విద్యా బడ్జెట్ ప్రవేశపెట్టాలని వ్యవస్థాపక అధ్యక్షులు టికె శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సోమవారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మరియు ఉన్నంత విద్య మండలి చైర్మన్ ప్రొ బాలకృష్ట రెడ్డి నీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల పోరాటాలు, త్యాగాల పునాదుల మీద నిర్మించబడిన ఈ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుందనీ అన్నారు. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారిన విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలు అలానే ఉన్నాయని ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో కూడా కనీస సౌకర్యాల కోసం విద్యార్థులు, అధ్యాపకులు పడిగావులు కాయాల్సివస్తోందని చెప్పారు. ప్రజలకు అవసరంలేని, అభివృద్ధికి పనికిరాని పథకాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వాలు విద్యార్థులు, మేధావులు అడుగుతున్న విద్యారంగానికి మాత్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారనీ వెల్లడించారు. ఈ నెల 12 నుండి ప్రారంభంకానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక విద్యా బడ్జెట్ ప్రవేశపెట్టి, మొత్తం బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని విద్యార్థి సేన డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ చింతల పవన్, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు భాస్కర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రిషబ్ జైన్, దుర్గా ప్రసాద్. భూమేష్, శ్రీకాంత్ రెడ్డి, సలీం, నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్యామ్ నిశాన్ యాత్రకు ఘన స్వాగతం పలికిన సంఘ సేవకుడు డా. ప్రేమ్‌ప్రకాష్ శర్మ

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః ఫాల్గున ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం జుమ్మెరాత్ బజార్‌లోని స్వర్గీయ నర్సింగ్‌దాస్ పల్లోడ్ క్లినిక్‌వద్ద సంఘ సేవకుడు డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్యామ్ నిశాన్ యాత్రకు ప్రత్యేకంగా స్వాగత వేదికను ఏర్పాటు చేసి, యాత్రకు డా. ప్రేమ్ ప్రకాశ్ శర్మ ఘన స్వాగతం పలికారు. ఈ యాత్రకు ఘన స్వాగతం పలికిన వారిలో మంజులా శర్మ, ప్రియాంక శర్మ, హరి నారాయణ్ వ్యాస్, కమల్ శర్మ, ఓంప్రకాష్ సింగ్, టి. సురేందర్‌సింగ్, బోనాల శ్రీనివాస్, ప్రద్యుమ్నాన్ మిశ్రా, ధీరజ్ శర్మ తదితరులు పాల్గొని యాత్రకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

# అద్దంకి దయాకర్ శుభాకాంక్షలు

## తెలిపిన కొప్పిశెట్టి దినేష్ కుమర్,



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో అద్దంకి దయాకర్ ను ఎమ్మెల్సీగా అధిష్టానం నియమించడంతో గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం అక్కడినుంచి నామినేషన్ వేసేందుకు అభిమానులు కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంటశ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని అద్దంకి దయాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జెప్టో సూపర్సేవర్ ప్రచారంలో జూనియర్ ఎన్టీఆర్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శీఘ్ర వాణిజ్య వేదిక జెప్టో, సూపర్సేవర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారంలో ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ భాగస్వామిగా ఉంటారు. ఈ సందర్భంగా జెప్టో చీఫ్ బ్రాండ్, కల్చర్ ఆఫీసర్ చందన్ మెండిరాట్టా మాట్లాడుతూ ఈ ప్రచారం జెప్టోలో అమ్మకందారులచే అందించబడిన ప్రత్యేకమైన తగ్గింపులను హైలైట్ చేస్తుంది. జూనియర్ ఎన్టీఆర్ తన ప్రత్యేకమైన శక్తి మరియు ఆకర్షణతో ప్రచారాన్ని మరింత ఉత్తేజకరంగా మార్చనున్నారు. ఈ ప్రచారం వేగవంతమైన, స్మార్ట్ షాపింగ్ అనుభూతిని అందించడంతోపాటు వినియోగదారులకు గణనీయమైన పొదుపును అందించనుంది. టీవీ, యూట్యూబ్, మెటా, అవుట్డోర్ ప్లాట్ఫామ్లలో ప్రసారం కానున్న ఈ ప్రకటన, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ సందర్భంగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని జెప్టో ఆశిస్తోంది.

# ఘనంగా ఉమెన్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ సీజన్ 3

- దుమ్ము లేపిన మహిళ డాక్టర్లు
- మొత్తం 4టీం లు, అందులో ఒక టీం పోలీసు కానిస్టేబుల్స్
- తామేం తక్కువ కాదంటూ బ్యాట్లకు పని చెప్పిన డాక్టర్లు
- టీ20ను తలపించేలా క్రికెట్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; డాక్టర్. నారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమెన్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ సీజన్ 3 విజయవంతగా నిర్వహించామని డాక్టర్. నారి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్. కీర్తన యాదవ్ ఆనందం వ్యక్తం చేసారు. సీజన్ 3లో మొత్తం 4టీం లు పాల్గొన్నాయని, అందులో పోలీసు కానిస్టేబుల్స్ టీం ఒకటి ఉందాన్నారు. గత రెండు సంవత్సరాలనుండి విమెన్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నమన్నారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున డాక్టర్స్ ఈ క్రికెట్ లో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. డాక్టర్లు నిత్యం పనిఒత్తిడి లో ఉంటారని ఇటువంటి గేమ్స్ ఆడడం వల్ల మానసిక ప్రశాంతత తో పాటు ఫిసికల్ ఫిట్నెస్ కూడ ఉంటుందని తెలిపారు. మహిళలు గేమ్స్ లో ఏ మాత్రం తక్కువ కాదని, అందులో మహిళ డాక్టర్లు కూడా అద్భుతమైన ప్రతిభని కనబరుస్తారాని అన్నారు..

## మహిళలకు స్ఫూర్తి ప్రధాత..సావిత్రి బాయి ఫూలే : ఆర్ పీ ఇందిరా ప్రియదర్శిని





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి ఫూలే మహిళలు అందరికీ స్ఫూర్తి ప్రధాత అని డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. సోమ వారం సావిత్రిబాయి ఫూలే 128వ వర్ధంతి సందర్భంగా గౌతంనగర్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి ఇందిరా ప్రియదర్శిని, తన సహ చర ఆర్ పీలు భవాని, అశ్వినితో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని మాట్లాడు తూ..సావిత్రిబాయి ఫూలే మహిళలు చైత న్యానికి, అభ్యున్నతికి, సమస్యల పరిష్కారా నికి ఎంతో కృాఎషి చేశారని తెలిపారు. పీడిత ప్రజలు, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృాఎద్ధికి కృాఎషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె కొనియాడారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి, మంచి వక్త సావిత్రి బాయి ఫూలే అన్నారు. నేటితరం మహిళలందరూ సావిత్రి బాయి ఫూలేను స్ఫూర్తిగా తీసుకొని, తమ ఇంట్లో ఆడపిల్లని చదివించి, ఆమెను గొప్పగా ఎదగనివ్వాలి, స్వశక్తితో బతికేలా ప్రోత్సహిం చాలని, అదే మనమందరం ఆమెకు ఇచ్చే ఘనమైన నివాళి ఆమె అన్నారు. ఈ కార్య క్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, రాజు, చక్రవర్తి, దాస్, మణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా..విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం స్వర్ణోత్సవాలు!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం స్వర్ణోత్సవాలు(1974-2024) యాభై యేళ్ళపండుగను నాంపల్లి తె లుగు విశ్వవిద్యాలయంలో అత్యంత వైభంగా నిర్వహించారు. స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ నిర్వహించారు. ప్రారంభ సభలో తెలంగాణ తొలి శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చట్టసభల్లో విశ్వబ్రాహ్మణులు ఉండాలని, రాజ్యాధికార దిశగా ఎదగాలని ఆయన సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఉండే విశ్వబ్రాహ్మణసమాజంలో స్వయం ప్రతిభ కృషితో విశ్వబ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. తానుకూడా ఎంతో ప్రతికూల పరిస్థితులను దాటుకుని ఎదిగిన్నట్లు సిరికొండ పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజానికి విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం దశను, దిశను అంఇంచాలని సూచించారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ధర్మపీఠం విస్తృతికి వ్యూహాత్మకంగా ప్రణాళికాయుతంగా పనిచేయాలని సిరికొండ సూచించారు. విశ్వబ్రాహ్మణధర్మపీఠం సభాపతి ప్రొ.త్రిమూర్తుల గౌరీశంకర్ , పులిగిల్ల శ్రీనివాసాచార్యులు, కొన్యాల శివానందం, సేవారత్న చొల్లేటి కృష్ణమాచార్యులు విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సంచాలకులు -వేడుకలను సమన్వయం చే సారు. పద్మశ్రీకూరెళ్ళ విఠలచార్యులు,పద్మశ్రీ స్థపతి డా.వేలు ఆనందాచారిలను "స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. విశ్వశిల్పి రామప్ప రమణీయ శిల్పకళ(చొల్లేటికృష్ణమాచార్యులు),కన్నెకంటి వెంకటర మణ రచించిన కాకతీయ వ్యాసమంజరి గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న విశ్వబ్రాహ్మణప్రముఖులకు ఈ సందర్భంగా సత్కారాలు ఉంటాయి. ధర్మపీఠం పూర్వ సభాపతులు-ఎర్రోజు లక్ష్మణాచారి, డా.చిన్మయ బ్రహ్మకవి, డా.శోభిరాల సత్యనారాయణ ,డా.వీవీఎల్ నరసింహారావు, డా.రాపాక ఏకాంబరాచార్యులు-సాహిత్యం, సేవలపై సంస్మరణంగా ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేసారు.పండిత సభను నిర్వహించారు. డా.లాలుకోట వెంకటచారి, కుందారపు గణేషాచారి, వేములవాడ మదన్ మోహన్,జస్టిస్ చంద్రకుమార్ , దోరణాల విశ్వకర్మ,పెందోట సోము, కొండపి శ్రీవెంకట గణేష్ బాబు, తెలంగాణతల్లి (ఉద్యమ)రూపశిల్పి బీవీఆర్‌చారి,వీణా విద్వాంసురాలు డాక్టర్ పంకజా మల్లిక్, టీకేచారి, ఎర్రోజు లక్ష్మణాచారి, చామర్తి వాణీశ్వరశాస్త్రి, బొజ్జ లక్ష్మణసేన, ముంజంపల్లి వీరబ్రహ్మేంద్రాచార్యులు,డా.కొల్లోజు కనకాచారి, పులుకూరి చంద్రప్రకాశరావు,గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు,రామడడు నర్సిం హాచార్యస్వామి, సూరోజు మంజుల-తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. సుమారు 100మంది వివిధరంగాల్లో ప్రతిభావంతులను సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. తెలంగాణ , ఆంధ్ర పలు జిల్లాల నుండి విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## డాక్టర్స్ కాలనీలో శ్రీ శివ సూర్య రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



కర్మ న్ ఘాట్,మేజర్ న్యూస్ :డాక్టర్స్ కాలనీలో శ్రీ శివ సూర్య రామాలయం శంఖుస్థాపన కార్యక్రమం వేదపండితులు బ్రహ్మశ్రీ సన్నిధానం శ్రీధర శర్మ చేతులమీదుగా పూజా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పూజా కార్యక్రమంలో జిగిని రామమూర్తి, వక్కలంక శ్రీనివాస రావు,రామాచార్యులు, వన్నాడీ శ్రీనివాస్, శివరాం, వుటుకురి దయాకర్, దండెం జనార్దన్ రెడ్డి, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, జీకే సత్యనారాయణ, ఆకారపు కృాఎష్ణ, చంద్రయ్యా, రామన్ గౌడ్, నరేష్, మమత, సరిత, నిత్య, కృాఎష్ణకుమారి, సంధ్య, రాధిక, రమ, వాణి, సీత, విజయలక్ష్మి, నాగేష్, ఎలిశెట్టి ప్రకాష్, తోట హనుమంతు, సాగర్, మల్లేష్ ఈ కార్యక్రమనికి అతిదులు స్థానిక సరూర్ నగర్ మరియు ఆర్. కె. పురం బీజేపీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ , కార్పొరేటర్ రాధా దిరజ్ రెడ్డి పూజలో పాలుగొని స్వామి వారి ఆశిస్సులు తీసుకొన్నారు.వారు మాట్లాడుతూ హిందు దేవాలయాలను పరిరక్షించ వలసిన భాద్యత భక్తులపై ఉందని, దైవ సన్నిధిలో జరువుకునే కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉటాయని అన్నారు. ఇప్పటివరకు ఎక్కడ లేని సూర్య దేవాలయం మన ప్రాంతములో నిర్మించ తలపెట్టిన శ్రీ సూర్య రామాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులకు, డాక్టర్స్ కాలనీ కమిటీ సభ్యులు ,కాలనీవాసులకు కృాఎతజ్ఞతలు తెలిపారు. సరూర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్ , సిద్దు, కబీర్ దాస్ పాలుగోన్నారు.

## అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హుడా కాలనీ ఫేజ్ -2లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, కాలనీల వాసులందరిపై అమ్మ ఆశీస్సులు అందాలని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఆలయంలో జరుగుతున్న ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు సంజయ్‌కుమార్ ఆలయాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో అమ్మ వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, వనస్థలిపురం కాలనీ నాయకులు భీరం శ్రీదర్, ఆలయ కమిటి అధ్యక్షులు ఆనంద్‌రాజ్, కార్యదర్శి సంతీష్‌కుమార్, ఆలయ కమిటి అధ్యక్షులు రాములు, కార్యదర్శి శ్రీనివాస్‌రావు, కోశాధికారి వెంకటేష్, కాలనీ కార్యదర్శి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃకాలనీలలో జరుగతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి చేసిన పనులు నాలుగు కాలాలు మన్నికతో ఉండే విధంగా నిర్మించాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. అధికారులు కూడా పనులను పర్యవేక్షించి పనులు సజావుగా నాణ్యతగా ఉండే విధంగాతగిన చర్యలు తీసుకోవాలన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్‌నగర్ కాలనీలో 27 లక్షల రూపాయల నిదులతో ఏర్పాటు చేయనున్న రోడ్డు పనులను కార్పోరేటర్ ప్రారంభించి కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో వీధి దీపాలు రావడం లేదని, కరెంటు స్థంభాల సమస్యలు ఉన్నాయని కార్పోరేటర్‌కు కాలనీ వాసులు విన్నవించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ ఫేజ్ - 1 అద్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ట్రెజరర్ రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, పుష్పాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హోమియోపతి వైద్యాభివృద్ధికి

## హెచ్‌ఎంఏటీ కృషి చేస్తుంది

- నూతన పాలకమండలి ఏకగ్రీవ ఎన్నిక
- అధ్యక్షులుగా డాక్టర్ కె గోపాలకృష్ణ
- ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జి దుర్గాప్రసాద్ రావు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెచ్.ఎం.ఎ.టి(హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) భవనం , స్ట్రీట్ నం.1 , హిమాయత్ నగర్ లో ఆదివారం జరిగిన ద్వైవార్షిక సర్వ సభ్య సమావేశం లో నూతన పాలకమండలిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డా. కె.గోపాలకృాఎష్ణ , ప్రధాన కార్యదర్శి గా డా. జి. దుర్గాప్రసాద్ రావు మరియు కోశాధికారి గా డా.వేణుగోపాల్ గౌరి ని వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా పాలక మండలి సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో డా.ఆనంద్ రావు మెంజి ,డా.మధు వారణాశి , డా. కె.యస్.గుప్త , డా. మాణిక్ ప్రభు , డా రాజశ్రీ షా ఉపాధ్యక్షులుగా , సాంకేతిక సలహాదారుడు గా డా.సి.వి.స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, డా. గౌతమ్ రాళ్ళబండి ఉన్నారు.డా.ఎస్.కె .వశిష్ట్ మరియు డా.జి.ఆర్.మోహన్ లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి రాబోయే రెండేళ్లకు (2025 - 2027) ఎన్నికైన నూతన అభ్యర్థులను ప్రకటించారు. ఎన్నికైన అధ్యక్షుడు డా.గోపాలకృాఎష్ణ మాట్లాడుతూ.. సభ్యులందరి సహకారంతో హెచ్.ఎం.ఎ. టి. కార్యక్రమాలను మరింత విస్తృాఎత పరిచి , హోమియోపతి అభివృాఎద్ధికి మరింత సమర్ధవంతంగా కృాఎషి చేస్తామన్నారు.

## బాలల నృత్య ప్రతిభ



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ :రవీంద్రభారతిలో ఉమెన్స్‌డే వేడుకల్లో బాలల తమ సంప్రదాయ నృత్యాలతో అలరించారు. గీతా నాట్యకళానికేతన్ నాట్యగురువు బి.చంద్రకళ (నాగారం)ఆధ్వర్యంలో బాలలు-సాన్వి, డీత్యా, మహశ్రీ, నవ్యశ్రీ, మీనాక్షి, రిత్విక నృత్యాంశాలను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య హాజరై ఈ బాలలను అభినందించారు. సంస్థ మెమెంటోలను, సర్టిఫికేట్లను చిన్నారులకు ప్రదానం చేసి సత్కరించారు.

# మా కాలనీ సమస్యలు పరిష్కరించండి

**• డీసీని కలిసిన మధురానగర్ సంక్షేమ సమితి నేతలు • కాలనీ సమస్యలపై వినతిపత్రం సమర్పణ**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని కాలనీ సంక్షేమ సమితి నేతలు జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు సంక్షేమ సమితికి చెందిన పలువురు నేతలు సోమవారం జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాను కలిసి కాలనీ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఫుట్ ఆక్రమణలు, వీధి కుక్కల బెడద, జీ బ్లాకు, ఎఫ్ బ్లాకుల్లో తాగునీటి కాలుష్యం, హెచ్ బ్లాకులో నీటి ఎద్దడి తదితర సమస్యలను డీసీకి వివరించారు. సమస్యల పరిష్కారం విషయంలో ఈ సందర్భంగా డీసీ సానుకూలంగా స్పందించారని కాలనీ నేతలు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాను కలిసిన వారిలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, 8 బ్లాకుల ఆర్గనైజింగ్ సెక్రటరీలు, 12 ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తదితరులున్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మల్కాజిగిరి 43 వ చార్టర్ నైట్ సెలబ్రేషన్

**విశిష్ట మహిళలకు సన్మానం**






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : డిస్ట్రిక్ 320 హెచ్, భగత్ రీజన్ జోన్ 1 పరిధిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో శనివారం రాత్రి 43 వ చార్టర్ నైట్ సెలబ్రేషన్ ఘనంగా జరిగింది. సఫిల్ గూడ డీవీవీ పబ్లిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో మహిళ దినోత్సవ వేడుకను పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళలను సన్మానించారు. ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ గవర్నర్ పిఎంజెఎఫ్ ఎన్. మనోహర్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ గంపా నాగేశ్వర రావు ఎంజెఎఫ్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్, జిల్లా సలహాదారు ఎ.లింగారెడ్డి,డిస్ట్రిక్ అద్వయి జర్ ఈవెంట్స్ రవీంద్రనాథ్ గుప్తా, డిస్ట్రిక్ కేబినెట్ సెక్రటరీ కమలాకర్ ముత్యాల, డిస్ట్రిక్ కేబినెట్ ట్రెజరర్ ఎస్పీ వై రెడ్డి, రీజి యన్ ఛైర్ పర్సన్ జి.బాల్చందర్ గౌడ్,జోన్ ఛైర్ పర్సన్ దొంతి శ్రీనివాస్, అధ్యక్షుడు కె. పాండురంగం గుప్తా, సెక్రటరీ డి.సాంబశివ రావు, కోశాధికారి మాశెట్టి శ్రీనివాస్ గుప్తా, చార్టర్ నైట్ ఛైర్ పర్సన్ సిహెచ్ ప్రసాద్, ఏ.సురేష్, సీనియర్ సభ్యులు వడ్డీ సుబ్బా రావు, పూర్ణచందర్, షకీల్ అహ్మద్, తదితరు లు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గత మూడు రోజులపాటు ఘనంగా జరిగాయి. ఈ మేరకు కాలనీలోని శ్రీ సాగి రామకృష్ణంరాజు సామాజిక భవనంలో ఈనెల 8, 9, 10 తేదీల్లో కాలనీ సంక్షేమ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో కాలనీ మహిళలకు పలు అంశాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. ఎనిమిదవ తేదీన బాస్కెట్లో బంతి వేయుట, దారం ముడులు వేయుట, గ్లాసులతో అంతస్తులు, తొమ్మిదవ తేదీన డి-బ్లాకు పార్కు వద్ద లెమన్ అండ్ స్పూన్, స్పీడ్ వాక్, మ్యూజికల్ చెయిర్స్, పదవ తేదీన సామాజిక భవనంలో క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కాలనీ మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా ఈనెల 12వ తేదీన సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తారని, అదేరోజు 'నారీ శక్తి'



అనే అంశంపై వక్తృత్వ పోటీ కూడా ఉంటుందని సంక్షేమ సమితి మహిళా విభాగం నేతలు తెలిపారు.

## క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పోలీసు స్టేషన్ సమీపంలోని చింతలబస్తీలో గల క్రిష్ణవేణి టాలెంట్స్ స్కూల్ లో సోమ వారం గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమం ఘనం గా జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు, గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజే శారు. వారి చేత వివిధ రకాల ఆటలు ఆడించి, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గ్రాండ్ పేరెంట్స్ మాట్లాడుతూ...తమను ఈ కార్య క్రమంలో భాగస్వామ్యం చేయడమే కాకుం డా, తమ ప్రాముఖ్యతను పాఠశాల పిల్లలకు వివరించడంతో పాటుగా, తమ చిన్నతనం జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసినందుకు పాఠశాల యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా.మంచాల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు హారిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ధర్మ నిధి సాహిత్య పురస్కారాల ప్రకటన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఏడుగురు సాహితీ ప్రముఖులకు తెలంగాణ సారస్వత పరిషత్తు ధర్మ నిధి సాహిత్య పురస్కారాలు ప్రకటించింది. 2025 సంవత్సరానికి డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారానికి మౌనశ్రీ మల్లిక్ ను,తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారానికి డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మను, నారప రాజు రాఘవ సీత పురస్కారానికి టి. శ్రీరంగస్వామిని, ఆచార్య మడుపు కులశేఖర రావు పురస్కారానికి ఆచార్య గుండె డప్పు కనకయ్యను, డాక్టర్ బి.ఎన్.శాస్త్రి పురస్కారానికి ద్యావనపల్లి సత్యనారాయణ ను, బూర్గుల రంగనాథరావు పురస్కారానికి డాక్టర్ వి. శంకర్ ను, డాక్టర్ కే.అంజిరెడ్డి పురస్కారానికి బైస దేవదాసును ఎంపిక చేసినట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరం లో పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో పురస్కార గ్రహీతలను ఐదు వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరించనున్నట్లు ప్రకటనలో వివరించారు.

## నెహ్రూనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నెహ్రూ నగర్ కాలనీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో 41 మంది కాలనీ వాసులు హాజరై వారి అభిప్రాయాలను పంచుకొని, కొత్త కమిటీని అందరు కలిసి ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సొసైటీ రిజిస్ట్రేషన్, కొత్త కమిటీ,దానికి సంబంధించిన విషయాల గురించి చర్చించుకున్నారు నూతన కమిటీ :- ప్రెసిడెంట్ -కే. నరసింహాచారి, వైస్ ప్రెసిడెంట్ హబీబ్, మల్లికార్జున్, జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ సలీం, జాయింట్ సెక్రెటరీ ఇసాక్, జహంగీర్ ఉదయ్, ట్రెజరర్ విజయ్ (బీఎస్ ఎన్ ఎల్) ఎంపికయ్యారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

**కామల్ల ఐలన్న**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి భరత్ నగర్ లోని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి హాజరైన బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీ య సంఘసంస్కర్త ఉపాధ్యాయిని, రచయి త్రి సావిత్రిబాయి పూలే అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియా డారు. విద్యాభివృ ద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షు డు జినుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శులు కాసర్ల నాగరాజు, పిట్టల భాస్కర్, ప్రచార కార్యదర్శులు, జోగు శ్రీనివా స్, పేపర్ శ్రీనివా స్, బండ లక్ష్మీనారాయణ, ఉడత నవీన్, కార్యవర్గ సభ్యులు బొడ్డుల దశరథ, సూర వెంకటయ్య ముదిరాజ్, మండల బిక్షపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలు ఇచ్చేవారిలా ఎదగండి

## వర్ధమాన ఇంజనీర్లకు ఫైటెక్ ఎంబెడెడ్ డైరెక్టర్ ఉద్బోధ..అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని ఫైటెక్ ఎంబెడెడ్ సేల్స్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్ ఉద్బోధించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ఐఐవోటీ ధోరణులు, ఆవిష్కరణలు అనే అంశంపై నిర్వహిస్తున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఆవిష్కరణలను నడిపించడంలో ఇంజనీర్ల పరివర్తన పాత్రను నొక్కి చెప్పారు. ఇంజనీర్లు కేవలం సేవ కోసం ఉద్దేశించబడలేదని, వారు కొత్త అవకాశాలు, ఉద్యోగ సృష్టికర్తలుగా అభివర్ణించారు. భారతదేశంలో సాఫ్ట్‌వేర్ లో ముందున్నప్పటికీ, స్వదేశీ హార్డ్ వేర్ లేదని, అలాగే ఎన్నో బహుళ జాతి కంపెనీలకు భారతీయులు నేతృత్వం వహిస్తున్నప్పటికీ, మనదైన విశ్వశ్రేణి ఉత్పత్తులు పెద్దగాలేవని విచారం వెలిబుచ్చారు. ఫైటెక్ ఎంబెడెడ్ లో లెక్కలేనన్ని వినూత్న ఉత్పత్తుల రూపకల్పన చేయగల మైక్రోప్రాసెసర్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. కొత్త వాటిని సృష్టించాలని, ఆవిష్కరణలు చేయాలని అభిలషించే వారంతా, తమ దృక్పథాన్ని తక్షణం మార్చుకుని, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని అరుణ్ కుమార్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ,ఫైటెక్ ఎంబెడెడ్, గీతం మధ్య సహకారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ భాగస్వామ్యం గీతం విద్యార్థుల కు సాంకేతికత బదిలీ, ఇంటర్న్ షిప్ లు, ప్రాంగణ నియామకాలకు మార్గం సుగమం చేస్తుందని అభిలషించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని అంతా సద్వినియోగం చేసుకుని, ఆచరణాత్మక అనుభవాన్ని గడించాలని పిలుపునిచ్చారు. దీనికోసం ఫైటెక్ తో మంగళవారం అవగాహనా ఒప్పందంపై సంతకం చేయబోతున్నట్టు డాక్టర్ శాస్త్రి ప్రకటించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, తమ విభాగం ప్రగతి, సాధించిన




విజయాలను వివరించారు. ఎఫ్ డీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. సోమవారం అంతా అధ్యాపకులకు శిక్షణ ఉంటుందని, మంగళ-బుధ వారాలలో విద్యార్థులకు వారి నైపుణ్యాలను పెంచుకునేలా శిక్షణ సాగుతుందని ఆయన వెల్లడించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి 17వ వార్షికోత్సవ మహోత్సవాలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీక్రోధి నామ సంవత్సర ఫాల్గుణ మాస శుక్లపక్ష ఏకాదశి అనగా మార్చి 10వ తేదీ సోమవారం నుండి హరిహరపుత్రుడు కలియుగ వరదుడైన శ్రీ అయ్యప్పస్వామి ప్రతిష్టాపన దేవాలయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. సోమవారం 108 కలసాలతో సర్వభిషేకం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్‌గౌడ్ పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉదయం 4గంటల నుండి సుప్రభాత సేవ, 5గంటలకు శ్రీ లక్ష్మీగణపతి హోమం, 9గంటలకు 108 కలశాలతో స్వరాభిషేకం, మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమము, సాయంత్రం 6గంటలకు దీపారాధన, సాయంత్రం 6.30 గంటలకు దివ్యపదునెట్టాంబడి పూజ మహోత్సవం, రాత్రి 9గంటలకు పడి ప్రజ్వలన, నీరాజనం, అనంతరం ఆల్పాహారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.లక్ష్మనగౌడ్, కమిటీ సభ్యులు బాలకృష్ణ, కాశిరావు, విజయ్, తివారి, సత్యనారాయణ, సోమేష్, నాగరాజ్, సంజీవ రెడ్డి, గోవిందరావు, మురలి, శ్రీను, సత్యనారాయణ, సింహాచలం, పూజారులు గోపాల కృష్ణ, సురేష్, ప్రవీన్, శివరామ్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించిన ప్రపంచ మలయాళి కౌన్సిల్ మహిళా ఫోరం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచ మలయాళి కౌన్సిల్ మహిళా ఫోరం హైదరాబాద్ ప్రావిన్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గ్రాండ్ వేడుకలతో జరుపుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆతిరా అజిత్ మహిళలు ఎదుర్కొంటున్న సాధారణ శారీరక ఆరోగ్య సమస్యల గురించి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మహిళా విభాగం అధ్యక్షురాలు షీలా అనిల్, కార్యదర్శి డాక్టర్ ప్రియా నాయర్, వైస్ ప్రెసిడెంట్ ప్రియా థామస్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రావిన్స్ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ నెడుంగాడి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు, అధ్యక్షుడు సెబాస్టియన్ స్వాగత ప్రసంగం చేశారు, డాక్టర్ నాజీ కురియన్ ధన్యవాదాలు తెలిపారు. సెక్రటరీ మెల్విన్ ఫిలిప్, వైస్ ఛైర్మన్ కెవి దేవరాజ. ప్రపంచ మలయాళి కౌన్సిల్ మహిళా ఫోరం హైదరాబాద్ ప్రావిన్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గ్రాండ్ వేడుకలతో జరుపుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆతిరా అజిత్ మహిళలు ఎదుర్కొంటున్న సాధారణ శారీరక ఆరోగ్య సమస్యల గురించి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మహిళా విభాగం అధ్యక్షురాలు షీలా అనిల్,




కార్యదర్శి డాక్టర్ ప్రియా నాయర్, వైస్ ప్రెసిడెంట్ ప్రియా థామస్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రావిన్స్ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ నెడుంగాడి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు, అధ్యక్షుడు సెబాస్టియన్ స్వాగత ప్రసంగం చేశారు, డాక్టర్ నాజీ క తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శకిరణం మహిళా దినోత్సవం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః ఆదర్శకిరణం మాసపత్రిక ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం త్యాగరాయగానసభలో నిర్వహించారు. నూతి శ్రీకాంత్ (తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్),బీజేపీ నేత గుండగోని భరత్‌గౌడ్,బాలలక్ష్మి బీసీ కమిషన్ సభ్యురాలు, ధనుంజయ్‌గౌడ్, మహాలక్ష్మి రామన్‌గౌడ్(కార్పొరేటర్,హిమాయత్‌నగర్)..తదితరులు హాజరయ్యారు. ఆదర్శకిరణం సంపాదకులు వంగాల సుజాత ,బాలరాజ్‌గౌడ్ దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల మహిళా సాధికారికత విభాగం, జాతీయ సేవా పథకం యూనిట్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, ఆర్థిక, అన్ని రంగాలలో స్వయం సమృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినులకు పాటల, నృత్య, మెహందీ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. మహిళా సాధికారికత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శారదా దేవి విద్యార్థులకు సమాజ సేవలో వునరంగితం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహిళా అధ్యాపకులను, మహిళ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.ఇందిరా, డాక్టర్ గీతా నాయక్ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ రమాదేవి, వై.రమాదేవి , లావణ్య, తదితర మహిళ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## మారణాయుధాలను తీసుకెళ్ళుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన టప్పాచబుత్ర పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టప్పాచబుత్ర టి. జంక్షన్‌వద్ద స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా,ఇద్దరు యువకులు మారణాయుధాలను తీసుకెళ్ళుతుండగా,వారిద్దరిని అరెస్టుచే సి,రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కార్వాన్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఓవైస్ (21),మహ్మద్ జియాఉల్లా జిలానీ(22),ఇద్దరు విద్యార్థులు.కల్సి టప్పాచబుత్ర టి. జంక్షన్‌నుంచి మారణాయుధాలను తీసుకెళ్ళుతుండగా, వాహనాలను తనిఖీ చేస్తున్న తమ పోలీసులు వీరిద్దరిని పట్టుకుని,అరెస్టుచేసి,వారివద్దనుంచి మారణాయుధాలను స్వాధీనం చేసుకుని,వారిద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# లీకేజీలపై జూమ్ మీటింగ్

## సత్వరమే పనులు పూర్తి చేయాలి : ఎండి అశోక్ రెడ్డి

## ప్రభావిత ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నిన్న రాత్రి ముఘల్ రెస్టారెంట్ వద్ద 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ లీకేజీ ఘటనపై ఎండీ అశోక్ రెడ్డి జలమండలి అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరమ్మతుల పనులపై తాజా పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, ట్రాన్స్మిషన్ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. లీకేజీ వల్ల నీటి సరఫరాలో అంతరాయం కలిగిన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగడకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు. సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.

**★క్షేత్రస్థాయిలో ఈడీ..** ఈ సందర్భంగా ఎండీ మరమ్మతులును పనులను సమీక్షించాలని జలమండలి ఈడీకి సూచించారు. ఈమేరకు ఈడీ మయాంక్ మిట్టల్ మరమ్మతులను క్షేత్రస్థాయిలో గంట గంటకు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ సాయంత్రం వరకు పూర్తిచేసి నీటి సరఫరా పునరుద్ధరణ చేయడానికి అవసరమైతే మరిన్ని గ్యాంగ్ లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు ఈడీ ఆదేశించారు. పనులను వేగవంతం చేయడానికి మైక్రో లెవల్లో ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు.

# ప్రభుత్వాలు మారినా ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

- అధికారం కోసం ఆర్టీసీ కార్మికులను పావులుగా వాడుకున్నారా?
- ఎన్నికల హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కార్మికులను మభ్య పెట్టేందుకే కంటి తుడుపుగా సమస్యల పరిష్కారం
- సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసినా ఫలితం శూన్యం
- టిజిఎస్ఆర్టిసి కనుమరుగే ప్రభుత్వ లక్ష్యమా?
- కార్మికుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించిన ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావట్లేదని, కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే పార్టీలు కార్మికులను పావులుగా వాడుకుంటున్నారని టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి ఆరోపించారు. సోమవారం ఫలక్నామ డిపో వద్ద గులాం గౌస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పెండింగ్ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తుందని తెలుపుతూ 2013 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ బాండ్ల డబ్బులు చెల్లించడాన్ని 1 ఏప్రిల్2017 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ అమలు చేయడాన్ని , కారుణ్యనియామాకాలు మరియు మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడాన్ని, సిసిఎస్ సమస్య పరిష్కరించాడాన్ని, ఈపీఎఫ్ నుండి వచ్చిన డిమాండ్ నోటీసుల కు డబ్బులు చెల్లించడాన్ని మరియు నిలిపి వేసిన ఫెస్టివల్ అడ్వాన్స్ పెంచి చెల్బంచడాన్ని స్వాగతిస్తూనామన్నారు. కానీ ఇవన్నీ ప్రభుత్వం కార్మికులకు కంటితుడువుగా పరిష్కరించబడే సమస్యలేనని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు నాడు డ్రైవర్ ముద్దు ఎలక్ట్రికల్ బస్సుల రాకతో నేడు కండక్టర్ ముద్దుగా కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు . జరిగే పరిణామాలను పరిగణలోకి తీసుకుంటే తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థను పూర్తిగా నిర్మూలణ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పావులు కదుపుతున్నదనే ఆరోపణ వ్యక్తం చేశారు.ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టి యూనియన్ల పునరుద్దరణ ,ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం. రిటైర్ అయిన వారికి టెర్మినల్ బెనిఫిట్స్ తో పాటు 2017 వేతన సవరణ అమలు చేసి ఏ రియర్స్ చెల్లింపు వంటి సమస్యలు పరిష్కారం కాకుండా తాత్సారం చేయడంలో అంతరమేమిటో అర్థం కావట్లేదు అన్నారు. ఇప్పటివరకు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలను ఎన్ని సార్లు కలిసి చర్చించాలని ప్రయత్నం చేసిన సమస్యలను వినటానకి సమయం ఇవ్వకపోవదాని రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖడిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను స్వయంగా 4 సార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు ఇచ్చి మాట్లాడిన స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పోన్నం ప్రభాకర్ గౌడ్ రవాణాశాఖా మంత్రి ని చాల సార్లు కలువడం విజ్ఞాన పత్రాలు ఇచ్చి మాట్లాడిన ఫలితం లేదన్నారు . నాడు అధికారం కోసం అందరూ ఆర్టీసీ కార్మికులను భుజాలపైకి ఎత్తుకున్న వారు నేడు మంత్రివర్గంలో ఉన్నారని, వారందరినీ సమస్యలను పరిష్కరించండి బాబూ అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కార్మికులు అందరు విశేషంగా కృాఎషి చేయడం జరిగిందినీ, అలాంటి ఆర్టీసీ కార్మికులతో కనీసం మాట్లాడక పోవడాన్ని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి ఘాటుగా స్పందించారు. అబ్రహాం వైస్ చైర్మన్ మాట్లాడుతు 25 మార్చి25 న డా:సంజీవ రెడ్డి జాతీయ అద్యక్షులు ఐఎన్టీయుసి అద్యక్షతన జరుగుతున్న రాష్ట్ర విస్తృాఎత స్తాయి జనరల్ బాడి మీటింగ్ ను విజయవంతం చేయాలని కార్మికులకు పిలువు నిచ్చారు. బి.యాదయ్య రాష్ట్ర ఉపాద్యక్షులతోపాటు డిపో కార్యదర్శి రవీందర్,వి.ఆర్.నాయక్. జమీర్,బాలయ్య, కష్ణవేణి,వి.బి.కెవరెడ్డి,వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత సావిత్రి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళదాం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మహిళా అభ్యుదయవాది, సంఘ సంస్కర్త ప్రజా సేవకురాలు మొదటి మహిళ విద్యావేత్త శ్రీమతి సావిత్రి జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి డివిజన్‌లోని చిలకలగూడా నందు ఆకారం రమేష ఆధ్వర్యంలో మరియు మధురానగర్ కాలనీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీమతి సావిత్రి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ ముందడుగు వేయాలని తద్వారా సమాజంలో మహిళ పాత్రను అత్యున్నతమైన స్థానములు నిలపాలని వారి కాళ్ళ మీద నిలబడి ప్రజలందరూ మహిళలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఆనందంగా గడపాలని ప్రజా జీవితంలో పాలుపంచుకోవాలని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందటి నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కనకట్ల హరి, అనిత, మేకల కీర్తి హర్ష కిరణ్, లోఖ్మ పద్మజ, ముత్తు మంజుల, రాము వర్మ, సత్తురి రవి, అనూష, భానుమతి, నాగమల్లేష్వరి, సరోజ, మమత, వాసవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదలను ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో ఆర్థిక భద్రత నిచ్చి, భరోసా నింపుతున్నది సీఎం సహాయనిధి. సోమవారం చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరై 21 లక్షల 46 వేల రూపాయల విలువగల 57 సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భద్రతను ఇస్తుందన్నారు. ఆర్థికంగా సతమతమైతున్న నిరుపేదలకు కాస్త ఉపశమనం కల్పించేందుకు సీఎం సహాయనిది చెక్కులను నేడు లబ్ధిదారులకు అందజేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందే విధంగా కృాఎషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, అర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సంపత్ గౌడ్, తెలంగాణ సాయి, యేసు, సుధాకర్, నదీమ్ రాయ్, దుర్గా రావు, మహిళ నాయకురాలు సంధ్య, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్‌గా మరోసారి కొప్పుల ఏకగ్రీవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన ట్రస్ట్ చైర్మన్ గా జిహెచ్ఎంసి బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం నరసింహారెడ్డి, సాయినాథ్ , కొప్పుల ఉపేందర్ రెడ్డి, . రామచంద్రరెడ్డి, మోహన్ రెడ్డి, సత్తయ్య, డి ఎస్ రామ రావు , ప్రదీప్ కుమార్, కే జగన్ మోహన్ రెడ్డి, జి రవీందర్ రెడ్డి, బి రత్నాచారిలను ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సూర్య www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

అల్వాల్, ఉప్పల్

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కేర్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ : బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళల సాధనలకు గౌరవంగా ప్రముఖ మహిళలకు అంకితమైన ప్రదర్శనలు, చర్చా కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా సినీ దర్శకురాలు బి.వి. నందినీ రెడ్డి, పద్మశ్రీ డా. మంజుల ఆనగాని (క్లినికల్ డైరెక్టర్ – కేర్ వత్సల్య), ఐపీఎస్ అధికారి ఎస్. రశ్మి పెరుమాళ్ (డీసీపీ, నార్త్ జోన్), ప్రముఖ సినీ నటి దివి వాద్య, సీనియర్ జర్నలిస్ట్ స్వప్న మరియు ప్రముఖ ఆంకాలజిస్ట్ డా. ప్రగ్యా చిగురుపాటి పాల్గొన్నారు.సినీ దర్శకురాలు నందినీ రెడ్డి మాట్లాడుతూ, మహిళల విజయాలను గౌరవించడంతో పాటు, సమాన అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ తరహా వేడుకలు మార్పుకు దారి చూపుతాయి అని అన్నారు. పద్మశ్రీ డా. మంజుల ఆనగాని మాట్లాడుతూ, మహిళలు సంరక్షకులుగా మాత్రమే కాకుండా, నాయకులుగా ఎదుగుతున్నారు. కేర్ హాస్పిటల్స్, మహిళల సాధనలను గుర్తించి, వారికి అవసరమైన అవకాశాలను అందించడానికి కట్టుబడి ఉంది అని తెలిపారు.కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, భారత మహిళలు గతం, వర్తమానం, భవిష్యత్తులో సమాజ




నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ వేడుక వారి బలానికి, సాధనలకు నివాళి అని అన్నారు.ఈ వేడుకలో పలువురు ప్రముఖులు, ఇతర నాయకులు హాజరై, మహిళల సాధనలను ప్రశంసించారు. లింగ సమానత్వం కోసం మరింత కృషి చేయాల్సిన అవసరాన్ని అందరూ గుర్తుచేశారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చే సిల్వాసా, దాద్రా అండ్ నగర్ 450 పడకల సామర్థ్యం గల నామో ఆసుపత్రి తొలి దశ హాస్పిటల్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సిల్వాసా, దాద్రా అండ్ నగర్ 450 పడకల సామర్థ్యం గల నామో ఆసుపత్రి తొలి దశను ప్రారంభించారు. రూ. 460 కోట్ల వ్యయంతో నిర్మించబడిన ఈ ఆధునిక వైద్యసేవల సౌకర్యం ఆ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు రూపొందించబడింది. అలాగే, ప్రధానమంత్రి రూ. 2,500 కోట్ల విలువైన పలు ప్రజాహిత సంక్షేమ ప్రాజెక్టులను, కొత్త ఆసుపత్రులు, పాఠశాలలు మరియు కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.తన సందర్శనలో, ప్రధానమంత్రి భవిష్యత్ నామో ఆసుపత్రి 3డీ మోడల్ను సమీక్షించి, దాని ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశేషమైన అంశం భారతదేశంలోనే తొలిసారి అభివృద్ధి చేసిన ఆధారిత మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స రోబోటిక్ వ్యవస్థ మిసో ఆవిష్కరణ. దీనిని మెరిల్ సీఈఓ వివేక్ షా ప్రదర్శించారు. నామో ఆసుపత్రి ప్రారంభం భారతదేశ వైద్య పరికర రంగాన్ని బలపరచడంలో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

**మెరిల్ లైఫ్ సైన్సెస్ గురించి:** మెరిల్ అనేది భారతదేశం కేంద్రంగా పనిచేసే ప్రముఖ అంతర్జాతీయ వైద్య పరికర తయారీ సంస్థ. ఈ సంస్థ ప్రపంచ వైద్య పరికర పరిశ్రమలో భారతదేశాన్ని ముందంజలో నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించింది. పరిశోధన మరియు అభివృద్ధిపై దృష్టి సారించి, నాణ్యతకు కట్టుబడి, 150కి పైగా దేశాలలో మెరిల్ అత్యాధునిక వైద్య పరికర పరిష్కారాలను అందిస్తోంది. భారతదేశంలో పెద్ద సంఖ్యలో విస్తరించిన ఈ సంస్థ అమెరికా, బ్రిటన్, యూరోప్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, బ్రెజిల్, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా మరియు ఆసియాలో కూడా అనుబంధ సంస్థల ద్వారా తన సేవలను విస్తరించింది. ఆధునిక సాంకేతికతతో కలిసి ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలను నెలకొల్పుతూ, మెరిల్ పరిశోధన అభివృద్ధి వాతావరణాన్ని మరింత మెరుగుపరుస్తోంది.

సిల్వాసా – 2025 మార్చి 7: గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సిల్వాసా, దాద్రా అండ్ నగర్ హవేలిలో 450 పడకల సామర్థ్యం గల నామో ఆసుపత్రి తొలి దశను ప్రారంభించారు. రూ. 460 కోట్ల వ్యయంతో నిర్మించబడిన ఈ ఆధునిక వైద్యసేవల సౌకర్యం ఆ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు రూపొందించబడింది. అలాగే, ప్రధానమంత్రి రూ. 2,500 కోట్ల విలువైన పలు ప్రజాహిత సంక్షేమ ప్రాజెక్టులను, కొత్త ఆసుపత్రులు, పాఠశాలలు మరియు కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ ఆధునిక సాంకేతికత ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలను విప్లవాత్మకంగా మార్చి రోగులకు మెరుగైన ఫలితాలను అందించనుంది.భారతదేశ ఆరోగ్యరంగాన్ని ముందుకు నడిపిస్తున్న నూతన ఆవిష్కరణలు మరియు సాంకేతిక అభివృద్ధులపై ప్రధానమంత్రి మోదీ ప్రత్యేక ఆసక్తి చూపారు. స్వదేశీ వైద్య సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయడం ఎంతో కీలకం అని ఆయన వెల్లడించారు. నామో ఆసుపత్రి ప్రారంభం భారతదేశ వైద్య పరికర రంగాన్ని బలపరచడంలో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

**మెరిల్ లైఫ్ సైన్సెస్ గురించి:** మెరిల్ అనేది భారతదేశం కేంద్రంగా పనిచేసే ప్రముఖ అంతర్జాతీయ వైద్య పరికర తయారీ సంస్థ. ఈ సంస్థ ప్రపంచ వైద్య పరికర పరిశ్రమలో భారతదేశాన్ని ముందంజలో నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించింది. పరిశోధన మరియు అభివృద్ధిపై దృష్టి సారించి, నాణ్యతకు కట్టుబడి, 150కి పైగా దేశాలలో మెరిల్ అత్యాధునిక వైద్య పరికర పరిష్కారాలను అందిస్తోంది.భారతదేశంలో పెద్ద సంఖ్యలో విస్తరించిన ఈ సంస్థ అమెరికా, బ్రిటన్, యూరోప్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, బ్రెజిల్, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా మరియు ఆసియాలో కూడా అనుబంధ సంస్థల ద్వారా తన సేవలను విస్తరించింది. ఆధునిక సాంకేతికతతో కలిసి ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలను నెలకొల్పుతూ, మెరిల్ పరిశోధన అభివృద్ధి వాతావరణాన్ని మరింత మెరుగుపరుస్తోంది.

# ఫైనల్ మ్యాచ్‌లో...న్యూజిలాండ్‌పై భారత్ గెలుపుతో...మల్కాజిగిరిలో అంబరాన్నంటిన...సంబురాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో భారత్ న్యూజిలాండ్ పై ఘనవిజయం సాధించడంతో ఆదివారం రాత్రి మల్కాజిగిరి లో సంబరాలు అంబరాన్ని తాకాయి. గౌతంనగర్ లో కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ రాజు ఆధ్వర్యంలో






ఆయన ఇంటి ముందు అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి క్రికెట్ పై తమకున్న అభిమానాన్ని, సంతోషాన్ని ఆయన చాటుకున్నారు.

★**పెళ్ళి వేడుకలో...స్క్రీన్ ఏర్పాటు...** మల్కాజిగిరి నరసింహ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పెళ్ళి వేడుక సందర్భంగా ఇండియా– న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు.దీంతో అభిమానులు క్రికెట్ మ్యాచ్, పెళ్లి వేడుకను చూస్తూ ఆనందంలో మునిగిపోయారు.

★**ఓల్డ్ మల్కాజిగిరిలో...** ఓల్డ్ మల్కాజిగిరి లో మహంకాళి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. 'విశాల్' నేతృత్వంలో క్రికెట్ అభిమానులు రోడ్డుపైకి చేరి పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబురాలు జరుపుకు న్నారు. ఓల్డ్ మల్కాజిగిరి నుండి సఫిల్ గూడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి త్రివర్ణ పతకాన్ని చేతబూని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వరుసగా మూడోసారి భారత్ ఐసీసీ ఛాంపియన్ షిప్ కప్ సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని 'విశాల్' అన్నారు.

## వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం

### జి.ఎం. జె.శ్రీను నాయక్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జలమండలి డివిజన్–3 పరిధిలోని అన్ని సెక్షన్ల పరిధిలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రంజాన్ మాసంను పురస్కరించుకునికూడ మజీదులవద్దకూడ తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు జల మండలి డివిజన్ –3 జనరల్ మేనేజర్ జె. శ్రీను నాయక్ తెలిపారు. సోమవారం గుడిమల్కాపూర్ మార్కెట్ నవోదయ కాలనీలోని జి.ఎం. కార్యాలయంలో ఆయన "మేజర్‌న్యూస్"కు పూర్తి వివరాలను వెల్లడించారు. వేసవిలో తాగునీటి సరఫరాలో ఏలాంటి జాప్యం లేకుండా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, లోప్రెషర్,వాల్‌లవద్ద లీకెజీలనుకూడ తమ సిబ్బంది అరికట్టవేస్తుందన్నారు. తాగునీటిలో మురికినీరు వస్తే,ఆలాంటి ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ఉచితంగా తాగునీటి ట్యాంకర్లద్వారా ప్రజలకు తాగునీరును అందిస్తున్నట్లు, వ్యక్తిగతంగా తాగునీటి ట్యాంకర్ అవసరం ఉన్న వారు ట్యాంకర్‌ను బుక్ చేసుకుంటే,24 గంటల్లో వారికి ట్యాంకర్ ద్వారా తాగునీరును అందిస్తున్నామన్నారు. తమ డివిజన్ పరిధిలో మొత్తం 74,703 నల్లా కనెక్షన్లు ఉన్నాయని,వాటిలో 2,600 కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయని, ఫిబ్రవరి నెలలో మొత్తం రూ.4.58కోట్లు రావల్సి ఉండగా, వాటిలో రూ.2.72 కోట్లు నల్లా బిల్లులు వసూలు అయినట్లు,మిగతా బిల్లులకోసం తమ సిబ్బంది ఇంటింటికివెళ్ళి ప్రజలకు తగిన అవగాహన కల్పించి, వారిని సకాలంలో బిల్లులు చెల్లించేవిధంగా తమవంతు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

## తుల్జా భవానీ దేవాలయంకు రూ. లక్ష విరాళం అందించిన సంజయ్ గాంధీ నగర్ కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 10): తుల్జా భవానీ దేవాలయం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నట్లు సంజయ్ గాంధీ నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుండ్రపల్లి రాజేష్‌లు అన్నారు. రూ.లక్షను తుల్జా భవానీ దేవాలయం కోసం సంజయ్‌గాంధీ కాలనీ నుంచి విరాళంగా సేకరించి అందజేశారు. ఆలయ అభివృద్ధికి కాలనీ తరపున మరింత పని చేయడం జరుగుతుందన్నారు.

## జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడీని కలిసిన వసంతం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 10)ః రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతిని సోమవారం ఆమె చాంబర్‌లో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువతో సన్మానించారు.

## మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నూతన కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 10): మాదిగల ఉద్యోగుల ఫెడరేషన్ కందుకూరు డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రంగారెడ్డి కార్యవర్గం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా యు.యశ్వంత్, అధ్యక్షులుగా బి.యాదగిరి, ప్రధానకార్యదర్శి జె.కృష్ణ, కోశాధికారి జె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.రామ్‌దాస్, కార్యవర్గ సభ్యులు జె.బాల్‌రాజ్‌లను ప్రకటించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపల్లి కృష్ణ మాదిగ, గానుగుపేట జంగయ్య, ఎంఎస్‌పీ మండల అధ్యక్షడు గానుగుపేట జంగయ్య, ఎఈఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 మార్చి 2025

# కల్మషం లేనిది అమ్మ ప్రేమ : మందకృష్ణ మాదిగ

**• ప్రజా ఉద్యమ కారునికి జన్మనిచ్చిన లలితమ్మ : జాజుల శ్రీనివాస్ గౌడ్ • వెలకట్టలేనిది అమ్మ ప్రేమ : కొలాన్ హనుమంత రెడ్డి • గొప్ప ఉద్యమకారునికి ఊపిరి లూదినది లలితమ్మ : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ • పాల్గొన్న జర్నలిస్టు నేతలు మారుతి సాగర్, విద్య వెంకట్, ఇస్మాయిల్**





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రజావాగ్గేయకారుడు ఉద్యమ నేత దరువు అంజన్న మాతృమూర్తి కీర్తిశేషులు లలితమ్మ దశదిన కార్యక్రమం గాజులరామారం డివిజన్ ద్వారక నగర్ లో జరిగింది, ఈ సందర్భంగా పలువురు నేతలు కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సభలో పాల్గొని లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు అమ్మ గొప్పదనాన్ని వర్ణించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కల్మషం లేనిది అమ్మ ప్రేమని నిజాయితీకి మారుపేరు తల్లేనని, తన నిజ జీవితంలో తన తల్లితో జరిగిన కొన్ని సన్నివేశాలని సభకు తెలియజేశారు, దరువు అంజన్న వాస్తవానికి బీసీ సమాజానికి సంబంధించిన కమ్మరి కులంలో వుట్టిన బిడ్డని దరువు అనే ఉద్యమ సంస్థనే తన ఇంటిపేరుగా మార్చుకొని కుల నిర్మూలనకు నాంది పలికారని దరువు అంజన్న గొప్పతనాన్ని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప వాగ్గేయకారుడు,ప్రజా ఉద్యమకారుడు అంజన్నను మన సమాజానికి అందించిన ఖ్యాతి కీర్తిశేషులు లలితమ్మకి దక్కుతుందని ఆయన కొనియాడారు, అమ్మ ఆరుగురు బిడ్డలకు ఒక కొడుకుకు జన్మనిచ్చి ఎంతో కష్టపడి యోగ్యులను చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దరువు అంజన్న నా సహ ఉద్యమకారుడని తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో త్యాగాలను చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఓయూ జాక్ చైర్మన్గా తెలంగాణ తీసుక రావడంలో క్రియాశీలక పాత్ర అంజన్నది అని ఇంత గొప్ప ఉద్యమకారునికి జన్మనిచ్చిన లలితమ్మ కు ఆయన అశ్రునివాళి అర్పించారు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ వెలకట్టలేనిది అమ్మ ప్రేమని అమ్మ ఎంత కష్టపడైనా బిడ్డల యోగక్షేమాలను చూస్తుందని వారు బాధపడితే తట్టుకోలేదని అమ్మ గొప్పతనాన్ని తెలియజేశారు, కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సాంస్కృతిక స్మృతి సమ్మేళనం పేరున సంతాప సభ జరిగింది ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన పేరొందిన గొప్ప గొప్ప కళాకారులు తమ పాటలచే అమ్మ గొప్పతనాన్ని వివరించి చెబుతూ అందరిని శోకతప్త సముద్రంలో ముంచారు, ఈ స్మృతి సమ్మేళనంలో కళాకారులు గంగపుత్ర నర్సింగ్, కోదారి శ్రీనివాస్,జడల రమేష్, గజ్వేల్ వేణు,నల్గొండ నరసన్న, అల రవి, మానుకోట ప్రసాద్, మోహన్ బైరాగి, నేర్నాల కిషోర్, చక్రాల రఘు, ఆజాద్, షేక్ బాబా, అనువోజు వెంకటేశం, నకరికంటి కిరణ్, పాలమూరు గోపాల్, శైలజ,అంజలి, పేరాల యాదగిరి, జనగామ ప్రతాప్, మాపల్లె శంకర్, వెంకటాచారి,యాకన్న, రమేష్, రాజు, హనుమంతు, బాలు, ప్రవీణ్, డోలక్ చిన్న శివ, ఫ్యాడ్ సంపత్, కీబోర్డ్ నారాయణ, బుల్లెట్ వెంకన్న, కొంద్ర కుమార్, గజ్జల శ్రీనివాస్,సాయిద్, అనిల్ తదితర పాల్గొన్నారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, శ్రావణ్, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, సూర్య దినపత్రిక బ్యూరో విద్య వెంకట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుమర్తి రాజు,బొట్టు సంజీవరెడ్డి, నర్సింగారావు, రూబెన్, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ విఠల్, టెమ్జు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, సాయి అలేఖ్య సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ, వేల్పూరి కామేశ్వరరావు,సత్యం రెడ్డి మల్లారెడ్డి కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ యండమూరి ఎంక్లేవ్ జాస్మిన్ గార్డెన్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ అన్న,వేణు,సామాజిక బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, నరహరి, జంగిరి ఇందిరా సుధాకర్, తిరుపతన్న, అన్న టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా నాయకులు సుగ్రీవు, భూమి శ్రీనివాస్, వి6 లక్ష్మణ్, దిశా భూమన్న, సూర్య నాగరాజ్, ప్రభాకర్, దామోదర్ రెడ్డి, టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు బాల్ రాజు, సాయిరాజ్, కుమార్, కూరాకుల నరసింహ, నర్సింగ్ యాదవ్, గుట్ట నర్సింగ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డు ఉద్యోగిని మోసగించిన నిందితుడి నుంచి రూ.36,50,000లక్షలు రికవరి చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు..



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ డిజిటల్ మోసగాడి చేతిలో రిటైర్డు ఉద్యోగి నిండా మోసపోయి ఏకంగా రూ.43లక్షల రూపాయలను మోసగాడి బ్యాంకు ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసిన నిందితుడినుంచి నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడినినుంచి రూ.36,50,000ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు,ఇట్టి డబ్బును కోర్టుద్వారా బాధితుడికి డిమాండ్ డ్రాఫ్ట్‌ద్వారా అందజేయడం జరిగిందని సోమవారం తన కార్యాలయంలో ఈ డిమాండ్ డ్రాఫ్ట్‌ను బాధితుడికి అందజేయడం జరిగిందని నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. ధార కవిత తెలిపారు. ఈ కేసును ఛేధించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన ఏ.సి.పి. శివ మారుతి , ఇన్‌స్పెక్టర్ కె. మదుసూదన్‌రావు,ఎస్.ఐ. మహిపాల్,హెచ్.సి. వెంకటేష్, మహేశ్వర్‌రెడ్డి,పి.సి. వెంకటేష్ లు ఉన్నారు.

## కంటి క్యాన్సర్‌పై అవగాహన పెంచాలి: త్వరిత నిర్ధారణతో ప్రాణాలను, చూపును రక్షించండి డా. స్వాతి కలికి



హైదరాబాద్, మార్చి 2025: కంటి క్యాన్సర్ అరుదైనదే అయినా, త్వరగా గుర్తించకపోతే ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉంది. ఎల్. వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్కు చెందిన హెడ్ – ఆర్బిట్ ఓక్యులర్ ఆంకాలజీ నిపుణురాలు డా. స్వాతి కలికి మాట్లాడుతూ, భారతదేశంలో రెటినోబ్లాస్టోమా వంటి బాల్య కంటి కాన్సర్లు అధికంగా నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కంటి వాపు, చూపు మార్పు, కంటి చుట్టూ గడ్డలు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా, క్రమబద్ధమైన కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. డా. కలికి సూచనల ప్రకారం, కంటి కాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించి సమయానికి చికిత్స చేయడం ద్వారా చూపును మరియు ప్రాణాన్ని కాపాడుకోవచ్చు.డా. కలికి ఆధ్వర్యంలో ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ మే నెలలో రెటినోబ్లాస్టోమా వారం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనుంది. వైటథాన్ పరుగు ద్వారా నిధుల సేకరణతో పాటు ప్రజలకు కంటి కాన్సర్ గురించి అవగాహన కల్పించనుంది. మరింత సమాచారానికి 9959154371 / 9963980259 సంప్రదించండి.

## చిత్తశుద్ధితో లక్ష్యంపై గురిపెడితే ఆడవాళ్లు దేనినైనా సాధించవచ్చు

**-రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క....**



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మహిళలు చిత్తశుద్ధితో తమ లక్ష్యంపై గురిపెడితే జీవితంలో దేనినైనా సాధించవచ్చుఅని రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) మహిళా ఫోరం ఆధ్వర్యంలో వర్చువల్ ఉమెన్స్ ఉత్సవాలను అధ్యక్షులు ఎం. నవీన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా అనసూయ సీతక్క పాల్గొని,మహిళా సాధికారతకోసం తాను చేసిన పోరాటం గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఐ.పి.ఎస్. అధికారిణి బడుగుల సుమతి,వియ్ హబ్ సి.ఈ.ఒ. సీతలు పాల్గొని,నాయకత్వం, పరిపాలన,ఆవిష్కరణలు,మహిళా వ్యవస్థాపకతలో వారి విశేషమైన కృషిని వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మలిపెద్ది నవీన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఏక్కడున్నా వారి ముందున్న సవాళ్ళను శక్తివంతంగా ఏదుర్కొవడంలో టి.టి.ఏ. అండగా ఉంటుందని,తెలంగాణ సమాజం.ఐ విశేష ప్రభావం చూపిన మహిళా మార్గదర్శకుల్ని సత్కరించుకోవడం చాలా గర్వంగా ఉందని,వారి నియమ నిబద్ధత,నాయకత్వం,కృషి, సవాళ్ళను ఏదుర్కొవడంలో వారి తెగువతో కోట్లాది మంది మహిళలకు మార్గదర్శకులగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా టి.టి.ఏ.వ్యవస్థాపకులు పి.మల్లారెడ్డి,సలహాదారులు చైర్ విజయపాల్‌రెడ్డి,కో-చైర్ డా.పి. మోహన్‌రెడ్డి,సభ్యులు ఎం. భరత్‌రెడ్డి,కె. వంశీరెడ్డి,కార్య నిర్వాహక కమిటీ ఫోరం సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించండి

**జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతిపత్రం**
**ప్రజావాణిలో భవన నిర్మాణాల ఫిర్యాదులే అధికం**
**అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు**
**కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ విమర్శ**



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ సోమవారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఎఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అల్లాపూర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో ఉన్న సమస్యలను వివరిస్తూ, ప్రధానంగా స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి కొరకై డివిజన్ పరిధిలోని వివిధ బస్తీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొంత మంది ప్రజా నాయకులు ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వనతి పత్రాలను అందజేయకుండా భవన నిర్మాణాల మీదనే ఇష్టానుసారంగా దృష్టి సారించి కొందరి ఫిర్యాదులను స్వీకరిస్తున్నటువంటి అధికారులు ప్రజా సమస్యలపై కూడా దృష్టి సారిస్తే బాగుంటుందని ఆమె తెలిపారు. కొంత మంది నాయకులు కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా ఇస్తున్నటువంటి ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి నిర్మాణంలో ఉన్నటువంటి భవనాలను సీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు జవాబుదారీగా పని చేయాల్సిన అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఈ సందర్భంగా కార్పొరేటర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జాహిద్ షరీఫ్ బాబా, నాగుల సత్యం, జావీదుద్దీన్, బొల్లు శ్రీనివాసరావు, కొండం శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్ హమీద్, కందాడి రామ్‌రెడ్డి, మల్లేశం, రాంబాబు, మధుసూదనాచారి, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

